# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 25.10.2018.**

## సెల్‌ఫోన్‌లోని యాప్ ద్వారా కోతముక్క జూదాన్ని నిర్వహిస్తు ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీస్

***నిందితుల వద్ద నుండి సుమారు రూ.2 లక్షల వెయ్యి నగదు, సెల్‌ఫోన్‌లు-9, బైకులు-5, స్కానర్ ప్లైయింగ్ కార్డ్సు బండెల్స్-6, బ్యాటరీ,రహస్యకెమెరా అమర్చిన రూ.500 బండిల్స్ -4, మైక్రో ఇయర్ ఫోన్ పీసెస్-2 మరియు స్పేర్ బ్యాటరీలు-6 స్వాధీనం***

విజయవాడ నగరంలోని పరిసర ప్రాంతాలలో జరుగుతున్న వివిద తరహా నేరాలపై విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపధ్యంలో విజయవాడ పోలీస్ కమీషర్‌గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్సు వారకి రాబడిన పక్కా సమాచారము మేరకు టాస్క్‌ఫోర్సు ఏ.సి.పి శ్రీ పి.మురళీధర్ గారి ఆద్వర్యంలో టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ శ్రీ రావి సురేష్ రెడ్డి మరియు వారిసిబ్బందితో ది.25.10.2018న విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలోని ఒక ఇంటిలో సెల్‌ఫోన్‌లోని యాప్ ద్వారా కోతముక్క జూదాన్ని నిర్వహిస్తున్న శిబిరంపై దాడిచేసి నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులు మరియు నలుగురు ఆడే వారు మొత్తం ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి ***సుమారు రూ .2 లక్షల వెయ్యి నగదు, సెల్‌ఫోన్‌లు-9, బైకులు-5, స్కానర్ ప్లైయింగ్ కార్డ్సు బండెల్స్-6, బ్యాటరీ,రహస్యకెమెరా అమర్చిన రూ.500 బండిల్స్ -4, మైక్రో ఇయర్ ఫోన్ పీసెస్-2 మరియు స్పేర్ బ్యాటరీలు-6 స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

విరాలలోకి వెళ్ళితే...విజయవాడ, సత్యన్నారాయణపురం, శ్రీనగర్ కాలనీకి చెందిన నేమాల నారాయణ(27), తన అన్నయ్య అయిన నేమాల సంజీవరావు(32) వారు ఉంటున్న ఇంటివద్ద మోసంతో కూడిన కొత ముక్క జూదంను నిర్వహిస్తున్నారు వీరు సి.వి.కె-350 యాప్‌ను ఇంటర్నెట్‌లోని గేమ్ పర్చేజర్ ద్వారా కొని దానికి సంబంధించి రూ.500లు నోట్ల మద్య బ్యాటరీ మరియు చిన్న కెమేరాను రహస్యముగా అమర్చి ఒక చిన్న బాడిద్ వలె చేసి స్కాన్‌డు ప్లైయింగ్ కార్డ్సును ఉపయోగించి జూదం నిర్వహిస్తూ సదరు ఎక్యూప్‌మెంట్ నారాయణ దగ్గర ఉంచుకొని దానికి సంబంధించిన సిగ్నల్స్ వినటానికి చెవిలో మక్కి అనే చిన్న పరికరాన్ని పెట్టుకొని జూదం ఆడుచూ "లోన బయట" పడబోయే ముక్కల యొక్క వివరాలు తనకు ముందుగానే తన దగ్గర ఉంచుకున్న సి.వి.కె-350 యప్‌లోని యక్యూప్‌మెంట్ ద్వారా విని జూదంలో తను గెలిచే విధముగా ఏర్పాటు చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నందున నిర్వహిస్తున్న నేమాల నారాయణ(27), తన అన్నయ్య అయిన నేమాల సంజీవరావు(32)లను మరియు ఆడుతున్నటువంటి మరోనలుగురు ముంగాల సంజీవకుమార్(38), సూరిశెట్టి మురళీకృష్ణ(43), చెక్కా పూర్ణ కిషోర్(40), ఎస్.కె.హజారత్(37)లను అదుపులోకి తీసుకుని స్వాధీన పరచుకున్న ***సుమారు రూ.2 లక్షల వెయ్యి నగదు, సెల్‌ఫోన్‌లు-9, బైకులు-5, స్కానర్ ప్లైయింగ్ కార్డ్సు బండెల్స్-6, బ్యాటరీ,రహస్యకెమెరా అమర్చిన రూ.500 బండిల్స్ -4, మైక్రో ఇయర్ ఫోన్ పీసెస్-2 మరియు స్పేర్ బ్యాటరీలు-6లను*** సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.

విజయవాడ నగరంలో ఎలాంటి జూదము మరియు బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొంటున్న వారిపైనా ఇదే విధమైన దాడులు కొనసాగుతాయి అని మరియు బెట్టింగ్ మాత్రమే కాకుండా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినప్పటికి పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసి కోవడం జరుగుతుంది. ఇలాంటి వాటి గురించి ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 2579999, 2576956 గాని డయల్ 100కు గాని, 4వ లైన్ యాప్ ద్వారాగాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నెంబరు 7328909090 మరియు చేరువ నేర నియంత్రణ అవగాహన రథంకు గాని సమాచారము అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియచేసినారు.

--xx--